ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 23-10-2025 | పేజీలు: 16

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా ఓపెన్ హౌస్

- పోలీసుల సేవలు, త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తి
- సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా సేవలపై విద్యార్థులకు అవగాహన
- పోలీసుల పనితీరు, సాంకేతిక పరికరాల పరిచయంతో విద్యార్థుల్లో ఉత్సాహం



10లో



# కానరాని కల్లాలు..

- రోడ్లపైనే పంట ఉత్పత్తులను ఆరబెడుతున్న రైతులు
- కేసీఆర్ ప్రభుత్వం హయాంలో 1019 నిర్మాణాలు
- కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో నిలిచిన నిర్మాణాలు

దిలావర్‌పూర్, ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను ఆరబెట్టుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. రహదారులపై ఆరబెడుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నివారించడానికి కేసీఆర్ సర్కారు 2021-2022 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కల్లాల నిర్మాణాలు చేపట్టింది. రైతులు తమ చేలలో నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. నిర్మల్ జిల్లావ్యాప్తంగా 1960 మంజూరు కాగా 1019 మంది కల్లాలను ఏర్పాటు చేసుకున్నారు. ఒక కల్లానికి అప్పటి ప్రభుత్వం రూ. ఒక లక్ష మంజూరు చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రూ.70 వేల నుంచి రూ.90 వేల వరకు చెల్లించింది. అంతలోనే అప్పటి కేంద్ర ప్రభుత్వం కల్లాల నిర్మాణాలు ఆపేయాలని సూచించింది. దీంతో రైతులు కూడా నిర్మాణాలు ఆపారు. రైతులు పంట ఉత్పత్తులను అరబెట్టుకునేందుకు కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యం కుప్పలు పోసి ఉంచుతున్నారు. రా త్రివేళ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రైతులు ప్ర త్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరముందని వాహనదారులు పేర్కొంటున్నారు. గతేడాది నిర్మల్-భైంసా 61వ జాతీయ రహదారిపై మక్కలు, వడ్లు అరబెట్టడంతో రాత్రి పూ ప్రమాదాలు జరిగాయి. కాగా.. కల్లాలను నిర్మించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నట్లు అధికారులు చెప్పుతున్నారు. కానీ.. నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయలేదు. దీంతో రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యపు అలవాట్లను కూడా అలవర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు పాఠశాల చదువు తో పాటు ఆరోగ్యపరమైన అ లవాట్లను కూడా అలవర్చు కో వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన "ఆరోగ్య పాఠశాల" స మీక్ష సమావేశంలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, ఆరోగ్య పా ఠ శాల కార్యక్రమం ద్వారా వి ద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగా హన పెరుగుతోందని, రక్తహీన త, ఐరన్ మాత్రల ప్రాధాన్యం వంటి అంశాలపై చైతన్యం ఏ ర్పడిందని పేర్కొన్నారు. ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ నిర్వ హించి తల్లిదండ్రులకు కూడా ఆరోగ్యంపై అవగాహన కల్పిం చాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 23 పాఠశాలల్లో మ రుగుదొడ్లు లేవని గుర్తించామ ని, వాటి నిర్మాణానికి ఈజీఎస్ నిధుల

మిగతా 10లో

# అన్నదాతల ఆందోళన

- పండించడం ఒక ఎత్తు అయితే అమ్ముకోవడానికి మరో కష్టమా?
- సోయా పంట కొనుగోలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు
- అతివృష్టితో అతలాకుతలమైన అన్నదాతలు
- విత్తనం నాటిన నుంచి అమ్మే వరకు ఆవేదనకు గురికావాల్సిందేనా?
- ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించేనా?
- అలసిపోతున్న అన్నదాత
- బోథ్ ప్రాంత రైతులు

9లో



# పుట్టినరోజు వేడుకగా జిల్లా కలెక్టర్, ఎంపీ లకు మెమెంటో అందజేసి సత్కరించిన యువ జన సంఘాల నాయకులు





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** పుట్టినరోజు వేడుకగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కు మేమేంటోలు అందజే సి స్థానిక యువజన సంఘాల నాయకులు ఘనంగా సత్కరిం చారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా పుట్టిన రోజు అక్టో బర్ 21, ఆదిలాబాద్ ఎంపీ గో డం నగేష్ పుట్టిన రోజు అక్టోబ ర్ 21 ఈ సందర్భాలను పుర స్కరించుకొని యువజన సం ఘాల జిల్లా అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష,ఉపాధ్యక్ష స భ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి కలెక్టర్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అందుకున్న ఉత్తమ పురస్కా రాలను మెమెంటోలు చిత్రీక రించి జిల్లా కలెక్టర్ ని.. పూల బోకే, శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు. అది లాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ బయోగ్రఫీ మెమెం టో లో చిత్రీకరించి ఎంపి నిపూ ల బోకే శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఒకరు అదిలాబాద్ జిల్లా లో తనదైన శైలిలో తనతోపాటు అధికారు లు నడిపించి జిల్లా వాసులకు ఉత్తమ సేవలందించి అదిలా బాద్ కీర్తిని దేశ చరిత్ర పుటల లో నిలిపి దేశ ప్రధాని చేతుల మీదుగా ఉత్తమ సేవా పుర స్కారం అందుకున్న వ్యక్తి అ యితే...మరొకరు రాజకీయా లలో తనదంటూ శైలిలో ముం దుకు నడుస్తూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న అప ర రాజకీయ మేధావి అని, ఇ రువురి పుట్టినరోజు ల సంద ర్భంగా యువజన సంఘాల ఆ ధ్వర్యంలో సన్మానించి సత్క రించడం జిల్లా చరిత్ర పుట లలో సువర్ణ అక్షరాలతో రాయ బడాల్సిన అంశమని యువజ న సంఘాల అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ ఈ సందర్భంగా తె లిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులు, సభ్యులు అబ్దు ల్ అజిజ్, అర్ఫాత్ ఖాన్, రా హుల్ జంజదే, నగేష్ దూస, ప్రమోద్,టాబ్రేజ్, మహేందర్, నారాయణ్ సిండే,అలాగే ఓ లంపిక్ జిల్లా అధ్యక్షులు గోవర్ధ న్ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5 వ మ హాసభలను జయప్రదం చేయండి

**ఇచ్చోడ, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదవ మ హాసభలను ప్రతి ఒక్కరూ పా ల్గొని విజయవంతం చేయాల ని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 51ని సవరిం చాలని సిఐటియు ఆదిలాబా ద్ జిల్లా అధ్యక్షులు బొజ్జషన డిమాండ్ చేశారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రం వాల్ పోస్టర్ల ఆవిష్కరణ ఈ నెల 2025 అక్టోబర్ 24, 25 న మ హబూబాద్ జిల్లా గార్ల లో జరి గే గ్రామపంచాయతీ ఎంప్లా యిస్%డ% వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర 5వ మహా సభలను జయప్రదం చేయా లని సిఐటియు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న తెలిపారు. శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో గ్రామపం చాయతీ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ను వారు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హా మీలో భాగంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేత నాలు పెంచాలని అన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెని ఫిట్స్ ఐదు లక్షలు, ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం క ల్పించాలని వారు డిమాండ్ చేశారు . జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ కొన సాగించాలని వారు అన్నారు. చాలామంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఆరోగ్యానికి గురై చని పోతున్నారని వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలన్నారు.మరణించిన కార్మికుని దహన సంస్కారా లకు 20,000 చెల్లించాలని, కా ర్మికులందరికీ ఇందిరమ్మ ఇం డ్లు ఇళ్ల స్థలాన్ని కేటాయించాల ని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కుల కోసం నిరం తరం పోరాటం చేస్తున్న సిఐటి యు అనుబంధ గ్రామ పంచా యతీ ఎంప్లాయిస్ అండ్ వర్క ర్స్ యూనియన్ మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒ క్కరూ హార్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో గ్రామపంచా యతీ వర్కర్స్ ఇచ్చోడ మండ ల అధ్యక్ష,కార్యదర్శి సుంచు రవి, అంజయ్య మండల ఉపాధ్యక్షులు దుబ్బాక రామక్క ఆశన్న నాయకులు మమ్మద్, లక్ష్మణ్ , సాయప్రావు, సూర్య వంశీ,మచ్చ నారాయణ,అదేళ్ల,చిన్నక్క,గంగమ్మ ఎల్లమ్మ రాజేశ్వర్,గంగాధర్ తథితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న రి యల్ వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** మామల మండలం లోని బట్టి సావర్ గాం గ్రామ సమీపంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వే సుకొని గత కొన్ని సంవత్సరా లుగా నివసిస్తున్న ఆదివాసి గి రిజనులను భయభ్రాంతు లకు గురి చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసు కోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణే ష్ డిమాండ్ చేశారు. బుధవా రం ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ కి వినపతి పత్రం స మర్పించారు. కుంరంభీంకాల నిలోని నివసిస్తున్న ఆది వాసీ లను భయభ్రాంతులకు గురి చేస్తున్న రియల్ స్టేట్ వ్యా పార స్థులు కళ్లెం భుమారెడ్డి, తిప్ప నారాయణ, సురేష్ అ గర్వా ల్, డేవిడ్ అడ్వాకెట్, మల్లేష్ పోలీస్ అనువారి పై చట్ట పర మైన చర్యలు తీసుకోవాలని, ఆదివాసులకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఆది లాబాద్ జిల్లా మావాల మండ లం భట్టిసవర్గాం సర్వే. నెం.72, ప్రభుత్వ భూమిలో 2007 నుం డి 2025 నేటి వరకు ఆదివాసీ నిరుపేద కుటుంబలు గుడిసిలే వేసుకొని కుంరం భీం కాలనిలో స్థిర నివాసం ఏర్పా టు చేసుకొా ని తమ, తమ కుటుంభాలను పోసించుకుంటు న్నామని, కుం రం భీం కాలనిలో ఆదివా సుల ను భయ బ్రాంతులకు గురిచే స్తూ వెళ్లగొట్టడానికి విశ్వ ప్రయ త్నాలు చేస్తున్న కళ్ళెం భుమా రెడ్డి, తిప్ప నారాయణ, సురేష్ అగర్వాల్, డేవిడ్ అడ్వకెట్, డివిజన్ అధ్యక్షులు,సోయం లలిత మహిళా సంఘం ఆది లాబాద్ డివిజన్ అ ధ్యక్షురా లు , వేడ్మ ముకుందరావు మా వల మండల అధ్యక్షులు తది తరులు ఉన్నారు.



## కళాశాలలో పిల్లల హాజరు శా తం తక్కువ ఉంటే వార్షిక ఫీ జుతీసుకోబడదు

**బజార్ హత్నూర్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండలం లోని కొలారిలో పిల్లలను, పోష కులను బజార్ హత్నూర్ ప్రభు త్వజూనియర్ కళాశాల అధ్యా పకులు బుధవారం ఇంటింటి కి వెళ్లికలిశారు. ప్రభుత్వ జూని యర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే క్రమం లో కొల్హారి గ్రామంలో ప్రతి వి ద్యార్థికి కళాశాలకు నిత్యం హా జరు కావాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఫేసియల్ రికగ్నషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎ స్)ముఖ గుర్తింపు హాజరు ద్వా రా హాజరు నమోదు కావడం వల్ల విద్యార్థులు గై ర్హాజరయి నట్లయితే వారికి వార్షిక ఫీజు తీసుకోబడదని, ఈ విషయా ల న్నింటిని అధ్యాపకులు వి ద్యార్థుల తల్లిదండ్రులకు వివ రిస్తూ చెప్పారు. విద్యార్థుల త ల్లిదండ్రులు తమ పిల్లలను క ళాశాలకు తప్పకుండా పంపిం చ వలసిందిగా కోరారు. ఈ కా ర్యక్రమంలో కళాశాల అధ్యాప కులు సుభాష్, జ్ఞానేశ్వర్, భీ మేష్, అశోక్ రెడ్డి, అహ్మద్ తది తరులు పాల్గొన్నారు.

## బజార్ హత్నూర్ నుంచి బోథ్‌కు డైరెక్ట్ బస్సుసౌకర్యం కల్పించాలి

**బజార్ హత్నూర్ మండల వాసుల డిమాండ్**

**బజార్ హత్నూర్, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ డిపో నుంచి బజా ర్ హత్నూర్ మండలకేంద్రం నుంచి బోథ్ వరకు నేరుగా ఆర్టీ సీ బస్సు సౌకర్యం కల్పించా లని బజార్ హత్నూర్ మండ లంలోని వివిధ గ్రామాలకు చెం దిన ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. బజార్ హత్నూర్ నుం చి ఇచ్చోడ, సొనాల వరకు మాత్రమే బస్సుల సౌకర్యం ఉంది. కానీ నియోజకవర్గం కేం ద్రం అయిన బోథ్ కు లేదని బోథ్ గ్రామంతో పాటు ఆ చు ట్టు పక్కన గల గ్రామాల ప్రజ లకు బజార్ హత్నూర్ మండ లంలోని ప్రజలకు బంధుత్వా లు ఉన్నాయి. అంతే కాకుండా అటు మహారాష్ట్ర ములోని శి వునికి బోథ్, మర్ల పెల్లి, శిఖర్ కైలాస్ టెక్డి మహాదేవుని మంది రానికి నిత్యం వందల మంది భక్తులు,జనాలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇది రాకపో కలకు చాలా దగ్గర బాట ఉన్న కారణంగా సమయం వృధా కా కుండా, ఖర్చులు కూడా తక్కు వ అవుతవని పలువురు జనా లు పేర్కొను చున్నారు. కొత్త మండలం ఐన సొనాల బోథ్ మండలం వరకు కొన్ని గిరిజన పల్లెలు కలుపుతూ చక్కగా తా రు రోడ్డు ఉంది. దూరం కూడా సొనాల నుంచి 7 కిలోమీటర్లు మాత్రమే. బజార్ హత్నూర్ నుంచి సొనాల 6 కిలోమీటర్లు అవి, ఇవి కల్పుతే బజార్ హ త్నూర్ నుంచి కేవలం బోథ్ 13 కిలోమీటర్లు మాత్రమే ఉం టుందని, బోథ్ కు బజార్ హ త్నూర్ మండలం లోని ప్రజలు కోర్ట్, సర్కిల్ స్టేషన్, ట్రెజరీ, రి జిస్ట్రేషన్, వ్యవసాయ మార్కె ట్ కేంద్రం,ఏరియా ఆసుపత్రి తదితర ప్రతీ పని నిమిత్తం పో వాలి. ఇక్కడ నుంచి నేరుగా బోథ్ కు బస్సు సౌకర్యం లేనం దున ప్రయాణీకులు సొనాల వద్ద ఆగిపోయి ఆటోలు నిండే వరకు లేదా నిర్మల్ కిన్వట్ కు నడిచే బస్సు కోసం గంటల త రబడి పడిగాపులు గాయాల్సి న పరిస్థితి ఉంటుంది. లేదా బజార్ హత్నూర్ నుంచి ఇచ్చోడ వరకు వెళ్లి అక్కడ నుంచి కుప్టి, బోథ్ ఎక్స్ రోడ్డు గుండా దూర ప్రయాణం చేసి పోవాల్సివస్తుందని పలువురు ప్రయాణీకులు వాపోతున్నారు. బజార్ హత్నూర్ మీదుగా ఆది లాబాద్ డిపో బస్సును నేరుగా సొనాల –అక్కడ నుంచి ఇంత వరకు ఎర్ర బస్సు ఎరుగని గిరి జన గ్రామాలు అయిన టివిటి పల్లి, జీడిపల్లి, పెద్దార్ల గుట్ట హనుమాన్, హునుమాన్ తండా, కడ్తారం, సాకేరా తది తర పల్లెల వారికిఎంతో మేలు చేకూరుతుంది.ఇప్పుడైతే ఈ మార్గంలో తారు రోడ్డు ఉన్న%శీ% దున సొంత వాహనాలు గల పెద్దలు, ద్విచక్ర వాహనయజ మానులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు.

# సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:** 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 125వ కొమరం బీమ్ జయంతి వేడుకలు

**జిల్లెడా గ్రామంలో మండలఅధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో...**

**చింతలమానేపల్లి:అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండల సర్ మేడి పోర్తేటి ప్రభాకర్‌రి జిల్లేడ గ్రామం లో కుమరం భీమ్ 125 వ జయంతి వేడుకలు నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ, గిరిజన వీరుడు కొమురం భీమ్ తన ప్రజలపై జరిగిన అణచివేతను చూసి, ఆయన తిరగబడి ఆ అణచివేతకు వ్యతిరేకంగా గళం వినిపించారు. "జల్, జంగల్, జమీన్" ు అంటే నీరు, అరణ్యం, భూమి ు ఇది కేవలం నినాదం కాదు, ప్రతి ఆదివాసీ మనసులోని గౌరవం, హక్కు కోసం గర్జన. తన ప్రజల స్వేచ్ఛ, గౌరవం కోసం, వారి హక్కుల కోసం పోరాడారు. మరణం ముఖం మీద ఉన్నా తల వంచలేదు. ఆయన త్యాగం నేటికీ మనకు ప్రేరణగా నిలుస్తోంది. ఆయన ఆత్మ నేటికీ మనలో ఉంది ు ప్రతి పర్వతంలో, ప్రతి నదిలో, ప్రతి న్యాయం కోసం పోరాడే మనసులో. ఈ పవిత్ర దినాన్ని మనం



కొమురం భీమ్ ఆలోచనలను స్మరించాలి, ధైర్యం, ఐక్యత, స్వాభిమానం. మన భూమిని, మన ప్రకృతిని, మన గౌరవాన్ని కాపాడే బాధ్యత మనదే అని అన్నారు .ఈ కార్యక్రమంలో కోయ సంక్షేమ సంఘం అధ్యక్షులు తలండి మధుకర్, గ్రామ పెద్దలు గురుదాస్, పటేలు బాపు లచ్చిరాం ,గుండాజి ,సాగర్ వెంకటేష్ , జలపతి, రాజు అరుణ్ పాల్గొన్నారు.

# స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించేందుకు సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

**జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:** జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు, జైన) యువకులకు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రొఫెషనల్, ఐ. టి. రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపారు. సంస్థ రిజిస్ట్రేషన్ / ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నెంబర్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ (తప్పనిసరి), గత 3 ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్స్, ఆడిట్ నివేదికలు, గత 3 సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు / సంబంధిత ప్రభుత్వ (రాష్ట్ర/ కేంద్ర) సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్ష అంచనా నివేదిక - సంస్థ అందించిన శిక్షణ నాణ్యత పై ధ్రువీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు - ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు/ బ్యాంకు స్టేట్మెంట్లు (తప్పనిసరి), జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు, పనిచేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా వివరాలతో శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్ - 5 లోని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యాలయంలో నవంబర్ 6వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.



# డాక్టర్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన శివశక్తి సంస్థ

**జన్నారం, అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి) :** డాక్టర్ సీట్ సాధించిన విద్యార్థినిని శివశక్తి సామాజిక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన పులిశెట్టి అశ్రుతకు ఇటీవల వెలువడిన నిట్ ఫలితాలలో డాక్టర్ సీటు వచ్చిన సందర్భంగా బుధవారం రోజు న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అదే గ్రా మానికి చెందిన శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో ఆమెకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఫౌండర్ పాలజి శ్రీనివాస్, అడ్మిన్ సేపురి గోపాల్, గ్రామకమిటీ సభ్యులు, స్థానిక యువత, ప్రజా ప్ర తినిధులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నూతన అధ్యక్షులుగా కందుల రమేష్



**జన్నారం, అక్టోబర్ 22 ,(ప్రజాజ్యోతి):** బీజేవైఎం మండల నూతన అధ్యక్షులుగా కందుల రమేష్ నియమితులయ్యారు. భారతీయ జనతా యువ మోర్చా జన్నారం మండల నూతన అధ్యక్షులుగా మండలంలోని దేవునిగూడ గ్రామవాసి అయిన కందుల రమేష్ ను నియమించినట్లు బుధవారం రోజున నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథో డ్ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భం గా నూతన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన నందుకు జిల్లా అధ్యక్షులు రితీశ్ రాథోడ్ కు ధన్య వాదాలు తెలుపుతూ పార్టీ కోసం నా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని పార్టీ చేసిన అభివృద్ధి కా ర్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసు కవెళ్లి పార్టీ బలోపేతానికి పాటుపడతానని అన్నా రు.

# నేడు ఆసిఫాబాద్ జిల్లా , మంచిర్యాల జిల్లా క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

**మంచిర్యాల ,22,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** ఎస్ జి ఎఫ్ ఉమ్మడిజిల్లా ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా , మంచిర్యాల జిల్లా క్రికెట్ క్రీడాకారులకు నేడు బెల్లంపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ప్రిన్సిపాల్, అంజయ్య సహకారంతో బెల్లంపల్లిలోని మురళి మెమోరియల్ క్రికెట్ క్లబ్ లో మంచిర్యాల జిల్లా ఆసిఫాబాద్ జిల్లా క్రికెట్ క్రీడాకారులకు జిల్లా జట్లకు ఎంపిక నిర్వహించ బడుతుందని డిఐఈఓ కె అంజయ్య తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు బెల్లంపల్లిలోని క్రికెట్ క్లబ్ కార్యదర్శి, గౌతమ్ ను సంప్రదించాలని ఎస్.జి.ఎఫ్.యు /19 కార్యదర్శి బాబూరావు పిడి తెలిపారు. విద్యార్థులు నేడు (23 తేదీ) ఉదయం 9 గంటలకు గౌతమ్ కు రిపోర్ట్ చేయాలని, విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతూ 19 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, ఒక కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు మాత్రమే రావాలని , విద్యార్థులు తప్పనిసరిగా వారి బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ లను వెంట తీసుకొని రావాలని, బోనఫైడ్ సర్టిఫికెట్ లేని విద్యార్థులను ఎంపికలో పాల్గొనడానికి అనుమతించరని ఎజిఎఫ్ కార్యదర్శి బాబూరావు తెలిపారు.వివరాలకు ఫోన్ నెంబర్స్. 9849922445/ 6281420180. వెంకటేశ్వర్లు ను సంప్రదించాలన్నారు .



## నేరాలు నియంత్రణ పై అవగాహన సదస్సు.

**బేజ్జూర్ అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో నిప్రదానాచౌరస్తాలో బుధవారం నేరాల నియంత్రణ కోసం సిసికేమరాలు ఎంతోఉ పయెగపడుతుందని ఎస్పైస ర్తాజ్ పాషా తేలిపారు. పలుసూచనలు అందించారు. కేమరాలు ఎర్పాటు చేసుకో వాలన్నారు. అన్లైన్ మెసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## రెండవ అర్ధభాగంలో 41.08 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించేందుకు ఏర్పాటు చేస్తాము

**సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. వెంకన్న జాదవ్**



**మంచిర్యాల ,22,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బొగ్గు ఉత్పత్తి మరియు సరఫరా సమీక్షా సమావేశం బొగ్గు శాఖ గౌరవ కార్యదర్శి విక్రం దేవ్ దత్, ఐఎఎస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కో ల్ ఎం )అండ్ సీవీఓ బి. వెంకన్న జాదవ్ హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంఛి పాల్గొన్నారు.ఈ సమావేశంలో సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి , రవాణా లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హామీ ఇచ్చారు. 20, అక్టోబర్ ,2025 నాటికి సింగరేణి 30.72 మిలియన్ టన్నుల (87%) బొగ్గు ఉత్పత్తి మరియు 29.47 మిలియన్ టన్నుల (89%) రవాణా పూర్తి చేస్తాం అని తెలిపారు.మొదటి అర్ధభాగంలో కురిసిన భారీ వర్షాల కారణంగా 3 మిలియన్ టన్నుల లోటును భర్తీ చేస్తూ, రెండవ అర్ధభాగంలో 41.08 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించేందుకు ఏర్పాటు చేస్తామని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కో ల్ ఎం )అండ్ సీవీఓ బి. వెంకన్న జాదవ్ వివరించారు

## ఎక్సైజ్ టెండర్లకు నేడే చివరి రోజు

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :** ఎక్సైజ్ టెండర్లకు నేడే చివరి అవకాశం అని కమిషనర్, ప్రొహిబిషన్. ఎక్సైజ్ డిపార్ట్మెంట్, తెలంగాణ, హైదరాబాద్ గారి ఆదేశానుసారం మంచిర్యాల జిల్లాలోని (73) మద్యం దుకాణాలకు అప్లికేషన్ల స్వీకరణ చివరి తేది: 23-10-2025 కు పొడిగించబడినది.జిల్లా మద్యపాన నిషేధ. అబ్కారీ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు, ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ యొక్క దరఖాస్తు ఫారాలను “సన్ షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్”, మంచిర్యాల నందు తేదీ: 23 - 10-2025 సాయంత్రం 5:00 గంటలలోపుసమర్పించగలరని తెలియజేయడమైనది. బుధవారం రోజు మద్యం దుకాణాలకు (6) అప్లికేషన్లు స్వీకరించడం జరిగింది. (73) మద్యం దుకాణాలలో కేవలం భీమిని, కన్నెపల్లి గ్రామాలలోని రెండు మద్యం దుకాణాలకు మాత్రమే (10) కన్నా తక్కువ దరఖాస్తులుస్వీకరించబడ్డాయిమిగతా అన్ని దుకాణాలకు రెండు అంకెల అప్లికేషన్లు రావడం జరిగింది కావున ఆశక్తి కలవారు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.తేదీ 27 - 10 - 2025 రోజున జిల్లా కలెక్టర్ మంచిర్యాల గారిచే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుందనీ కావున దరఖాస్తుదారులు ఇట్టి విషయం గమనించి తేదీ: 27-10-2025 న పి.వి.ఆర్ గార్డెన్స్, శ్రీరాంపూర్ (పోలీస్ స్టేషన్ ప్రక్కన), మంచిర్యాల నందు ఉదయం 10:00 గంటలకు తప్పక హాజరు కావాలని. జిల్లా మద్యపాన నిషేధ %ఽ% అబ్కారీ అధికారి తెలిపారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:** జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం లతో కలిసి సి. సి. ఐ. అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహకులతో పత్తి కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని / రంగు మారిన / వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని, పత్తిలో తేమ శాతం, కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సి.సి.ఐ. కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా125వ కొమురం భీం జయంతి వేడుకలు....

**రాజ్ గోండ్ సేవా సమితి మండలఅధ్యక్షులు పెందోర్ రాజు ఆధ్వర్యంలో...**



**చింతల మానేపల్లి:అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాలమండలంలోని వీర్దండి గ్రామంలో కొమరం భీమ్ 125వ జయంతిని పురస్కరించుకొని రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు విగ్రహానికి పాలాభి షేకం చేసి, పూల దండ వేసారు.. ఈ మేరకు ముందుగా కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆదిలాబాద్ నుంచి ఉమ్మడి ఖమ్మం వరకు నేడు కొమురం భీం జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా కొమురం భీమ్ వర్ధంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ప్రభుత్వ పెద్దలకు రాజ్ గోండ్ సేవా సమితి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన ఎంపీడీవో లక్ష్మీకాంత్



**సారంగాపూర్ అక్టోబర్ 22 (ప్రజాజోతి) :** మండలంలోని కొట్ల (బి) గ్రామంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని. నాసిరకంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదని అన్నారు.అనంతరం ఐకెపి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ఎవరైనా ఐకెపి సభ్యులు ఇళ్ల నిర్మాణంలో డబ్బులు ఇబ్బందులు ఉంటే ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణానికి లక్ష రూపాయలని రుణం ఇప్పిస్తామని ముగ్గురు సభ్యులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నిర్మాణానికి కోసం ఇవ్వడానికి తీర్మానం చేశామని అన్నారు.ఈ కార్యక్రమం లో గృహ నిర్మాణ ఇంజనీరు పంచాయతీ సెక్రటరీ సుధాకర్ గ్రామ సిబ్బంది మధు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఐకెపి సిబ్బంది, ఇండ్ల నిర్మాణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రాజ్యాధికార పార్టీ సమావేశం మార్మోగింది

- పార్టీ బలోపేతానికి అలుపెరుగని పోరాటమే లక్ష్యంగా పనిచేయాలి
- రాజ్యాధికార పార్టీ బలోపేతానికి తీన్మార్ మల్లన్న సైన్యం కదిలింది
- పార్టీ, ప్రజల సమస్యలే ధ్యేశంగా పార్టీ పిడికిలి బిగించారు.
- సిర్పూర్ కాగజ్ నగర్ లో పార్టీ సమావేశంలో సందడి నెలకొంది
- తెలంగాణ రాజ్యాధికారి పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలి
- ప్రవీణ్ రాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్
- ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి ఉప్పరి నాగేష్





**ఆసిఫాబాద్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** కొమురంభీం అసిఫాబాద్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా కమిటీ, నియోజకవర్గాల కమిటీ సమావేశం సిర్పూర్ కాగజ్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ హాజరయ్యారు. ?జిల్లా కమిటీలకు కొమ్ముల ప్రవీణ్ రాజ్ దిశానిర్దేశం చేశారు. ?ఈ సమావేశంలో కొమ్ముల ప్రవీణ్ రాజ్ జిల్లా, నియోజకవర్గాల ఇన్చార్జిలను, కన్వీనర్లను నిర్దేశించి ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి, ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై జిల్లా నాయకులకు వివరించారు. ?ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ?పార్టీ కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో ఉండాలని ఆకాంక్షించారు. కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. రాజ్యాధికార సాధనలో మీ కృషి చాలా ముఖ్యం అన్నారు. నిస్వార్ధ సేవతోనే పార్టీ లక్ష్యాలను చేరుకోగలం అని గళం విప్పారు. ప్రతి గ్రామంలో, ప్రతి నియోజకవర్గంలో పార్టీ పట్టు పెంచడానికి కృషి చేయాలి తెలిపారు. ఇన్చార్జిలు మరియు కన్వీనర్లు ప్రజల్లోకి వెళ్లి పార్టీ లక్ష్యాలను వివరించాలని సూచించారు. వారి సమస్యలను తెలుసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం తదితరులు పార్టీ బలోపేతానికి అభిప్రాయాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొమ్ముల ప్రవీణ్ రాజ్, ఉమ్మడి అదిలాబాద్ సోషల్ నెట్వర్క్ ఇన్చార్జ్ ఎండి లతీఫ్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి మహేష్ వర్మ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి ఉప్పరి నాగేష్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా గౌరవ సలహాదారుడు కోట వెంకన్న మరియు సింగం నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ రాటే రవీందర్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి సతీష్ గౌడ్, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జి కృష్ణపల్లి సురేష్ మరియు గాది సురేష్ పాల్గొన్నారు.

# మే ఎం పాపం చేశాం,దిందారైతుల పోడు భూముల సమస్యపరిష్కారం తీరే దెన్నాడో.?

**సంవత్సర కాలం గడిచిన భూమీ కోల్పోయిన వారికి న్యాయం కోసం ఎదురు చూపు.....**

**ఎడారిగా, బీడుగా మారిన దిందా గ్రామ వాసుల పోడు భూములు...**

**ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టించుకోని అధికారులు....**



**చింతల మానేపల్లి : అక్టోబర్22.(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం కర్జెల్లి రేంజ్ పరిధిలోని దిందా గ్రామంలో ఫారెస్ట్ అధికారులు వ్యవసాయన్నీ అడ్డుకొని అటవి భూములను లాక్కొన్ని దిందా ప్రజలను ఫారెస్ట్ అధికారులుగత సంవత్సనుండి సాగుచేస్తున్న పోడు భూములను సాగు చేయకుండా పారెస్ట్ అధికారులు మాంచెలు వేసి రాత్రింబవాళ్ళు కాపు కాసి, అడ్డుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తూ,600 నుండి 1000 ఎకరాల వరకు భూమిని ట్రెంచ్ కొట్టి,అటవి భూములను స్వాధీనం చేసుకున్నారు.భూమీ కోల్పోయిన వారికి 3 , 4ఎకరాలు భూమినీ ఇస్తామని ఫారెస్ట్ అధికారులు చెప్పినా ఇంతవరకు ఆ సమస్య తీరలేదు.సంవత్సర కాలం గడిచిన భూములన్నీ బీడు బారిన ప్రజాప్రతినిదులకు, నాయకులకు, ఫారెస్ట్ ఉన్నత అధికారులకు, పాలనా అధికారికి, చెప్పిన, పోడు భూములకోసం దీక్షలు, పాద యాత్రలు చేసిన ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని, భూములు కోల్పోతే మరణం మే శరణ్యం అని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. దిందా గ్రామ ప్రజలు పనులు లేక వలస వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, అక్కడి ప్రజలు గోడుదిన స్థితిలో ఉన్నదని పట్టించుకొనే నాధుడులేదని దేవుని మీద భారం వేసుకొని మిరే రక్ష అంటూ వెలబోస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించి మాకు న్యాయం చేయాలని లేని యెడల మా గ్రామానికి ఓట్ల కోసం వచ్చే నాయకులు మమ్ములను ప్రలోబలు పెట్టి ఓట్లు దండుకొనే వారిని హెచ్చరిస్తూ మా పోడు భూమూలసమస్య పరిస్కారం చెసి మా గ్రామానికి రావాలి అని స్థానిక ఎలక్షన్లో వచ్చే వారిని హెచ్చరిస్తూ లేదా అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కుతో బుద్ది గుణపారం నేర్పుతమని అన్నారు. పోడు భూములసమస్య పరిస్కారం చేస్తారా? లేదా రైతుల సహనంతో పరీక్ష చేస్తారో, సహనం కోల్పోతే పూర్తి బాధ్యత ప్రభుత్వం, అధికారులే అనివెల్లడించారు..

# ప్రభుత్వభూమి కబ్జాకు పాల్పడితే శిక్షార్హులు

**మంచిర్యాల రూరల్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :** నస్పూర్ మండలంలో సర్వే నెంబర్ 119 లోని ఐటిసి అనుకోని ఆక్రమణను తొలగించి ఐటిసి కి రహదారికి ఇవ్వడం జరిగింది,మిగతా సర్వే నెంబర్ లు 42 లో నస్పూర్ తహసీల్దార్ కార్యాలయం,గ్రంధాలయం,ఐటి ఆఫీస్ కి కేటాయించిన స్థలంలో ఆక్రమణను తొలగించి ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు చేసారు. సర్వే నెంబర్.42,43 మధ్య వివాదానికి సంబంధించి సర్వే కోసమై ల్యాండ్ సర్వేయర్ ఏ.డి, ఎస్ ఎల్ ఆర్ మంచిర్యాల రాసిన లేఖ పై స్పందించి సర్వే చేయడం జరిగింది. నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సంతోష్ తెలిపారు.అంతే కాకుండా సబ్ స్టేషన్ అనుకోని ఆక్రమణ విషయంలో ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు చేశామని తహసీల్దార్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఎవరైనా అగంతకులు కబ్జా చేసినట్లయితే వారిపై ఉక్కుపాదం మోపి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కొమురం భీమ్ ఆశయాలను సాధించాలి

- ఐక్యవిద్యార్థి సంఘం



**మంచిర్యాల ,22,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** కొమురం భీమ్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐక్య విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో ఎస్టీ బాలుర వసతి గృహంలో కొమురంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ మాట్లడారు .ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ విద్యార్థి జేఏసీ చైర్మన్ చేరాల వంశీ బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట క్రాంతికుమార్ టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ సంజయ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్క రించండి

**మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే పా యల్ శంకర్ వినతి**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) :** పండించిన పంటను అమ్ము కు నేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగి ంచాలని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఆ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విన్నవించారు. ఈ మేర కు మంగళవారం హైదరాబాద్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను కలిసి వినతి పత్రం ఇ చ్చారు. సోయాబీన్ పంటకు ప్రభుత్వమే కనీస మద్దతు ధర తో కొనుగోలు చేయాలనిఎమ్మె ల్యే కోరారు. రైతులు మార్కె ట్ లో తక్కువ ధరలకు అమ్ము తున్నారనీ, ప్రస్తుతం రైతులు క్వింటాలు కు రూ. 1200%-%రూ. 1500 వరకు నష్టపో తున్నార న్నారని వివరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు బెంగాల్ గ్రామ్ విత్తనాలను సబ్సిడీపై ఇ వ్వాలని కోరారు. పత్తి అమ్మ కాలకు వచ్చే రైతులు గంటల కొద్దీ వేచిచూసే పరిస్థితి ఉంద నీ, అందువల్ల మార్కెట్ యార్డ్ లో రైతులకు ఆహారం పంపిణీ చేయాలన్నారు. అలాగే కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర దల ప్రభావిత మండలాల్లో పం టల నష్టం జరిగిన రైతులకు త క్షణం పంట పరిహారం మంజూ రు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రైతుల ఆర్థిక పరిస్థితి ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలనికోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పే ర్కొన్నారు.

# విద్యారంగ అభివృద్ధి దిశగా చర్యలు





జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)
జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి

**వాంకిడి అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి):** విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి తెలిపారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమరి మండల గోయగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పలు పాఠ్యాంశాలలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని ఝరి గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంఝరి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో విడతలవారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గ్రామంలో నూతనంగా మంజూరు చేయబడిన ఇండ్ల స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలోని ప్రజలతో సమావేశమై త్రాగునీటి సదుపాయాలు, గ్రామంలో నెలకొన్న సమస్యల వివరాలను తెలుసుకొని త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగంజాయి [404]గ్రాములు పట్టుకున్న పోలిసులు..

**బి. సంతోష్ కుమార్, కౌటాల సర్కిల్,,ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో...**

**ఎస్సై ఇస్లావత్ నరేష్...**

**చింతల మ్యనేపల్లి:అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆసిఫాబాద్ ఏ ఎస్పీ చిత్తరంజన్, కాగ జ్ నగర్ డీ ఎస్పీ వహీదుద్దీన్, ఆదేశాల మేరకు గంజాయి అమ్మకాల పై గట్టి నిఘా ఏర్పాటు చేయగా చింతల మానే పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 404 గ్రాముల ఎండు గంజాయి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలం లోని టెకంగూడ గ్రామానికి చెందిన దుర్గం శాంతబాయి (భర్త )లింగయ్య, ఆమె కొడుకు వ్యవసాయం చేస్తుండగా వ్యవసాయం లో లాభం లేదని ,అధిక డబ్బులు వస్తాయని ఆశపడి గంజాయి అమ్మేందుకు పథకం వేశారు. ఈ క్రమంలో గత కొన్ని రోజుల కిందట దాదాపు కిలో ఎండు గంజాయి కొనుగోలు చేసి, ఇంటికి తీసుకువచ్చి దాచి పెట్టారు. ఇందులో సగం వరకు అమ్మగా మిగిలిన దాన్ని ఇంట్లో దాచి ఉంచారు. ఈ క్రమంలో బుధవారం శాంతబాయి ఇంట్లో ఉన్న ఎండు గంజాయి రణవెల్లి శివారులో ఉన్న తమ చేనులో దాచి పెట్టేందుకు, వెళ్తుండగా తమకి అందిన పక్కా సమాచారం మేరకు కౌటాల సీఐ సంతోష్ కుమార్ ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తో కలిసి ఆకస్మిక దాడి చేసి మార్గ మధ్యలో శాంతబాయి నీ పట్టుకుని తనిఖీ చేయగా ఆమె వద్ద 404 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. ఆమెను అదుపులోకి తీసుకుని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేయడం జరిగింది.దీని విలువ 8080 రూపాయలు ఉంటుంది. శాంతబాయి నీ రిమాండ్ కి తరలించడం జరిగింది. మారకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి అమ్మకం, సరఫరా పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఎవరైనా దీనికి సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని,.ప్రకటన లోకౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు.



## బెల్లంపల్లిలో మెగా జాబ్ మేళా..

**మందమర్రి , అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):** మందమర్రి బెల్లంపల్లి ఏ.ఎం.సి క్రీడా మైదానంలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాక్రిష్ణ తెలిపారు. బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాధాక్రిష్ణ మాట్లాడుతు బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాలతో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి సంస్థ, నోబల్ ఏంపవర్మెంట్ వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. మందమర్రి, బెల్లంపల్లి పరిసర ప్రాంతాలలోని సుమారు 7000 మంది నిరుద్యోగ యువత రానున్నట్లు తెలిపారు. మెగా జాబ్ మేళాకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు, దాదాపు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. దాదాపు 7,000 మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. మ్యాన్ ఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్ ఐటి, డిజిటల్ మార్కెటింగ్, సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థలు నియమాకాలు చేపట్టనున్నట్లు, సాధ్యమైనంతవరకు అదే రోజు నియామక పత్రాలు అందే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని అన్నారు. స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు సింగరేణి పునాది వేస్తుందని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, గోగర్ల శోభన్ బాబు, నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ పాల్గొన్నారు.

## డీసీపీ భాస్కర్‌ను కలిసిన జీ.ఎం రాధాకృష్ణ..



**మందమర్రి , అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):** ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ బుధవారం మంచిర్యాల డి.సి.పి ఏ.భాస్కర్ లను కలిసారు. సింగరేణి సంస్థ అధ్వర్యంలో ఆదివారం బెల్లంపల్లి సింగరేణి ఏ.ఎమ్.సి గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళకు డీసీపీ భాస్కర్ ను ఆహ్వానించారు. వచ్చే నెల మూడోవ తేదీన రామకృష్ణాపూర్ లో నిర్వహించనున్న ఆర్కే.పి.ఓ.సి పేస్ 2 ప్రజాభిప్రాయ సేకరణ పై డిసిపితో మాట్లాడరు. జి.ఎం రాధాక్రిష్ణ వెంట ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి ఉన్నారు.




# మానవ అక్రమ రవాణా నిర్మూలన మన అందరి బాధ్యత

**ప్రజ్వల సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ**



**ఆదిలాబాద్ టౌన్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** మానవ అక్రమ రవాణా అనేది ఒక సామాజిక సమస్య, ఇది త రతరాలుగా వస్తున్న సమస్య, దీనిపై అందరం సమిష్టి పోరా టం చేయడం ద్వారానే నిర్మూ లన సాధ్యమని ప్రజ్వల సంస్థ ప్రాజెక్టు మేనేజర్ బలరామ కృ ష్ణ అన్నారు. ముఖ్యంగా ఈ స మస్యల్లో యుక్త వయసు బాలి కలు పెద్ద మొత్తంలో మోసపో తున్నారని, వీరిని లైంగిక వ్యా పారం లో అమ్ము తున్నారని వాపోయారు. పిల్లలను శ్రమ దోపిడీ, ఇతరులను అవయవా ల దోపిడీకి వాడుకుంటున్నా రని పేర్కొన్నారు. తద్వారా అధికంగా డబ్బులు సంపాది స్తున్నారని అన్నారు. దీన్ని నిర్మూలించడం లో ఉపాధ్యా యులు శక్తి వంతమైన పాత్ర పోషించాలని, పిల్లలను అప్ర మతం చేయాలని, ముఖ్యంగా మొబైల్ వాడడం, సోషల్ మీ డియా ద్వారా మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. మా నవ అక్రమ రవాణా అనేది ప్ర పంచం లోనే మూడవ అతి పెద్ద వ్యవస్థీకృత నేరంగా ఉం దని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీని కి గురి అవుతున్నారని వాపో యారు. ప్రజ్వల స్వచ్ఛంద సం స్థ విద్యా శాఖ సమన్వయము తో ఆదిలాబాద్ లోని గవర్న మెంట్ హై స్కూల్ నెంబర్ 2 లోకి శిక్షణ ఇస్తున్నారు. ఇందు లో అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ట్రాఫికింగ్ అంశాలపై వివరించారు. ఉపా ధ్యాయులు తమ పాఠశాలల్లో ఈ విషయాలను పిల్లలకు చె ప్పాలని, పేరెంట్స్ మీటింగ్ లో కూడా వీటిపైన చర్చజరగాల ని, ఏవైన సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ 100 నంబర్స్ ను సంప్ర దించాలని అన్నారు. ఈ శిక్షణ లో బృంద చర్చలు, లఘు చి త్రాలను ప్రదర్శించడం ద్వారా శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో ప్రజ్వల సిబ్బంది సురేష్ కుమా ర్, భూపాల్, రమాదేవి, జిల్లా లోని వివిధ మండ లాలనుండి ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.




# పాఠశాలలో ఘనంగా అశ్వకుల్లా ఖాన్ జయంతి వేడుకలు



**మందమర్రి, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):** స్వతంత్ర సమరయోధులు అశ్వకుల్లా ఖాన్ 125వ జయంతి వేడుకలు మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ కుమార్ విహాల్ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశ్వకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ అక్టోబర్ 22 1900 సంవత్సరంలో ఉత్తర్ ప్రదేశ్ లోని షాజహాన్ పూర్ ముస్లిం పఠాన్ కుటుంబంలో అశ్వకుల్లా ఖాన్ జన్మించారని అన్నారు. చిన్న వయసులోనే దేశభక్తి భవాని పెంపొందించుకొని స్వాతంత్ర పోరాటంలో ఆసక్తిని పెంచుకొని గాంధీజీ సహాయాన్ని నిరాకరణ ఉద్యమంతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని అన్నారు. చిన్నతనం నుండి దేశ స్వతంత్రం కోసం వీరోచితంగా పోరాడి దేశ స్వతంత్రం కోసం ఉద్యమం చేశారని ఉద్యమంలో నిధుల సమీకరణ కోసం కాకోరీ వద్ద రైలు దోపిడీ చేశారని అన్నారు. పట్టుబడిన అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం 1927లో ఉరిశిక్ష విధించిందని వీర మరణం పొందిన ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతు విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలల్లో స్వాతంత్ర సమరయోధుల మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఘనంగా అష్ఫాకుల్లా ఖాన్, కొమురం భీం జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్, ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి వేడుకలు మాజీ ఆర్మీ జవాన్, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది రాజేష్ కుమార్ పివ్హాల్, రాణి పివ్హాల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం తో కలిసి అష్ఫాకుల్లా ఖాన్, కొమురం భీం చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం మాట్లాడుతూ, అష్ఫాకుల్లా ఖాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్ పూర్ ముస్లిం కుటుంబంలో జన్మించి, చిన్న వయస్సులోనే దేశభక్తి భావాన్ని పెంపొందించుకొని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆసక్తిని పెంచుకోవడం తో పాటు మహాత్మా గాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమంతో పలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడని వివరించారు. చిన్నతనం నుండే దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి, దేశం కోసం వీర మరణం పొందాడని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించు కోవడంతో పాటు స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవమైన కొమురం భీమ్ ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, అమరుడయ్యాడని కొనియాడారు. అనంతరం రాజేష్ కుమార్ పివ్హాల్ మాట్లాడుతూ, విద్యార్థులలో దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలల్లో స్వాతంత్ర సమరయోధుల, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, పి తిరుపతి, జి దేవమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో కొమరం భీమ్ చిత్రపటానికి నివాళి

**సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ**

**ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

**ఖానాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం షాంపూర్ రైతు వేదికలో సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రారంభించారు. అంతకుముందు రైతు వేదిక వద్ద కొమురం భీం జయంతి సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడారు. రైతుల ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రైతులు పంటల రక్షణ కోసం, అధిక దిగుబడులకు మోతాదుకు మించి ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడడం వల్ల భూసారం కోల్పోయి నష్టపోతున్నారని అన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వాడకాన్ని చేపట్టి భూముల సారం పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమేష్, ఏ ఈ ఓ లు రవీందర్, జయశ్రీ, సహకార సంఘం చైర్మన్ ఎస్ పి రెడ్డి, ఆర్టిఏ జిల్లా సభ్యులు దూట రాజేశ్వర్, మాజీ సర్పంచ్ జాదవ్ జగదీశ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు

- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి
- మావల పోలీస్ స్టేషన్ కేసు ఘ టనలో వ్యక్తుల మొబైల్ ఫోన్ లలో ఎలాంటి అశ్లీల, అభ్యం తరకర ఫోటోలు లేవు
- మొబైల్ ఫోన్ లలో మహిళల న్యూడ్ ఫోటోలు ఉన్నా యం టూ అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు
- అసత్య ప్రచారాలు సోషల్ మీ డియా, వాట్సప్ గ్రూపులలో చే సిన వారిపై, అడ్మిన్ లపై చర్య లు
- బాధితులు ఎవరైనా నిర్భయం గా పోలీసులను సంప్రదించ వచ్చు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** గత రెండు రోజుల క్రితం మావ ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గిన ఓ కేసులో ఎవరైనా దు ష్ప్రచారాలు చేసినా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవ ర్తించిన వారిపై చర్యలు తప్ప వని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వ్యక్తుల మొబైల్ ఫోన్ లలో ఎలాంటి మహిళల అశ్లీల ఫోటోలు ఉ న్నాయంటూ సోషల్ మీడియా లో లేదా వాట్సాప్ లలో దు ష్ప్రచారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని తెలిపారు. మహిళలు లే దా బాధితులు ఎవరి కారణం గానైనా బాధకు గురి అయితే నిర్భయంగా జిల్లా పోలీసులు యంత్రాంగాన్ని సంప్రదించ వ చ్చని, ఫిర్యాదులు చేయవచ్చ ని వారిపై కేసులు నమోదు చే య ౦ బ డ తా య ౦ ని తెలిపారు. మహిళల న్యూడ్ ఫోటోలు మొబైల్ ఫోన్ లో ఉన్నాయని విషయం అవాస్తవం, వాటిని పూర్తిగా పరిశీలించడం జరిగిం దని తెలిపారు. మహిళలు ఎవ రి చేత అయిన సోషల్ మీడి యాలో గానీ, నేరుగా గానీ బా ధింపబడినట్లైతే, వేధింపులకు గురైనట్లయితే, బ్లాక్ మెయిల్ కి గురైనట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదిం చాలని, నేరస్థులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వారి వివరాలను గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు. ఈ విషయంపై వా స్తవాలు తెలుసుకోకుండా ఎవ రైనా ధర్నాలకు ఎలాంటి నిరస న కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబ డతాయని హెచ్చరించారు.

# తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 88 లక్షలతో డివిజనల్ సబ్ ట్రెజరీ ఆఫీస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేబొజ్జు పటేల్



**ఖానాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోనిదఉట్నూర్ మండల కేంద్రంలోగల తహసీల్దార్ కార్యాలయం ఆవరణ లో సబ్ ట్రెజరీ కార్యాలయనికి 88 లక్షల రూపాయలతో నిర్మాణంతో తలపెట్టిన భవన నిర్మాణ పనులకు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ త్వరితగతంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# అడవి పందుల రక్షణ కోసం అమర్చిన కరంట్ వైర్ కు తగిలి వ్యక్తి మృతి

**ఖానాపూర్ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామంలో పంటపొలనికి రక్షణగా అడవి పందులను చంపేందుకు ఏర్పాటు చేసిన కరంట్ వైర్ ప్రమాదవశాత్తు తగిలి గజానంద్ అనే వ్యక్తి మృతి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు నార్నూర్ నాయకపు గూడ కు చెందిన గజనంద్ చేపలు పట్టడానికి పోయి తిరిగి వరి పొలం నుండి వస్తుండగా వైర్ తగిలిందని తెలిపారు మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పంట పొలం దార్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు కేస్ పై పూర్తి విచారణ జరిపి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అజయ్ కుమార్ అన్నారు

# జిల్లా స్థాయి గోసేవ పరీక్షలో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో మస్కాపూర్ విద్యార్థులు

**ఖానాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ గోసేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పరీక్షలో మొదటి,రెండవ,నాల్గవ,ఐదవ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మొదటి స్థానం పొందిన విద్యార్థి బలగం నవ్య,రెండవ స్థానం పొందిన అభినయ్,నాల్గవ స్థానం పొందిన గడ్డి సంజన,ఐదవ స్థానం పొందిన దీప్తి లను పాఠశాలలో ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ నెల 26 న హైదరాబాద్ లోని కేశవ నిలయం లో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలో మొదటి స్థానం పొందే వారికి రాష్ట్ర గవర్నర్ అవార్డ్ తో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందిస్తారని,అందులో కూడా విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, తొంటి శంకర్,కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్, రాపర్తి కిషన్ ప్రసాద్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అన్నదాతల ఆందోళన

**బోథ్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ వద్ద రైతులు ధర్నా చేపట్టారు.సోయా పంట చేతికొచ్చిన సోయా పంట గత 20 రోజుల నుండి స్థానిక మార్కెట్ యార్డ్ లో తేమ శాతం లేకుండా ఆరబెట్టి మార్కెట్ యార్డు లో సోయా పంట నిల్వలు పేరుకపోవడంతో కనీసం మార్కెట్ యార్డ్ లో కూడా సోయా పంట తీసుకువద్దమన్న కూడా స్థలం కూడా లేదని ప్రభుత్వం ఒకపక్క రైతు ప్రభుత్వం అంటూ మోసాలు చేస్తుందని... ఈ రోజు కనీసం పండించిన పంట అమ్ముకుందామన్నా కూడా కనీసం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరుగాలం కష్ట పడి పండించిన పంట అమ్ముకుందమన్న కూడా ప్రభుత్వం కొనుగోలు చేపట్టడం లేదని ఒక పక్క రబీ కి పంట సాగు చేయాలో లేక సోయా పంట కోసం రాత్రింబవళ్ళు మార్కెట్ యార్డు లోనే వుండవలసి వస్తుందని వెంటనే సోయా పంట ను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు... మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సోయా పంట కొనుగోలు చేయాలని అదే విధంగా అకాల వర్షాల వల్ల పంట దిగుబడి రాలేదని నష్ట పోయిన ప్రతి రైతుకు 10 వేల రూపాయల సహాయం తో పాటు వరి పంట కు ఏవిధంగా అయితే 500 రూపాయలు బోనస్ ఇస్తుందో అదే విధంగా మా ప్రాంతంలో పండిస్తున్న , పత్తి,సోయా ,మొక్క జొన్న,కందులు,పెసర్లు,మినుములకు,కు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని అన్నారు.రెండు మూడు రోజుల్లో సోయా పంట కొనుగోళ్లు జరపాలని లేని పక్షంలో రైతులందరం ఏకమై ఉద్యమాలు చేస్తామని సూచించారు. ఈ ధర్నా కార్యక్రమం లో బోథ్ మండల రైతులు, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, ఇట్టేడి మోహన్ రెడ్డి,బోడ్డు శ్రీనివాస్,కొట్టాల రమేష్ రెడ్డి , సోమ్ శంకర్,రాజారాం, చాంద్ బాషా,రైతు వేదిక అధ్యక్షుడు బొర్రన్న, శ్రీదర్ రెడ్డి,అల్లకొండ ప్రశాంత్,స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు,మాజీ సర్పంచులు లతో పాటు సోయాబీన్ పంట రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఆయన రూటే సపరేటు...



పొన్న ప్రధానోపాధ్యాయుని అ క్రమాలపై విచారణకు జిల్లా క లెక్టర్ ఆదేశం




**ప్రజా జ్యోతి కథనానికి స్పందన**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** ఆయన రూటే సపరేటు అనే శీర్షికతో బుధవారం ప్రజా జ్యో తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ స్పం దించారు. ఆ ప్రధానోపాధ్యా యుడు జరిపిన అవినీతి అక్ర మాలపై విచారణకు ఆదేశిం చారు.సిరికొండ మండలంలోని పొన్న ప్రాథమికోన్నత పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్ జరిపిన అవినీతి అక్ర మాల ఆరోపణలు పై తక్షణమే విచారణ జరిపి నివేదిక సమ ర్పించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యా శాఖ అధికారి (ఐటిడిఏ ప్రాజె క్టు అధికారిని) ఖుష్బూ గుప్త సంబందిత అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సిరికొండ మండల విద్యాశాఖ అధికారి సునీల్ నే తృత్వంలో సెక్టోరియల్ అధి కా రి రఘు రమణ, ఇచ్చోడ మం డల విద్యాదికారి బిక్కు, బోథ్ మండల విద్యా దికారి మైమూ ద్ లు సిరికొండ మండలం పొ న్న గ్రామంలోని ప్రాథమికో న్న త పాఠశాలకు చేరుకుని విచా రణ చేపట్టారు. బియ్యం స్టాక్ రిజిస్టర్ తో పాటు పాఠశాలకు అందిన నోటు బుక్కుల వివ రాల రికార్డులను తనిఖీ చే శా రు. పొన్న ప్రాథమికోన్నత పా ఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ అదే పాఠశాలకు చెందిన స్వావెంజర్ మనోహర్ వేతనం కాజేయడం తో పాటు పిల్లలకు భోజనం పెట్టాల్సిన బి య్యం, నోటు బుక్కులు బ్లాక్ మార్కెట్లో క్రయించారని బుధ వారం ప్రజా జ్యోతి దినపత్రి కలో ఆయన రూటే సపరేటు అనే శీర్షికన కథనం ప్రచురిత మైన విషయం విధితమే. అం తేకాదు గ్రామస్తులు మంగళ వారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు లిఖిత పూర్వకంగా ఫిర్యా దు చేశారు. ప్రధానో పాధ్యా యుడు సూర్యప్రకాష్ పై వచ్చి న ఆరోపణల పై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ చ్చిన ఆదేశాల మేరకు అధికా రులు విచారణ చేపట్టారు. స్వావెంజర్ మనోహర్ ను సై తం విచారించారు. పలువురు విద్యార్థులను, గ్రామస్తులను ప్రధానోపాధ్యాయుడు జరిపిన అవినీతి అక్రమాలపై విచారిం చారు. ఈ సందర్భంగా సిరికొం డ మండల విద్యాశాఖ అధికా రి సునీల్ మాట్లాడుతూ పొన్న ప్రధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్ పై వచ్చిన ఆరోపణల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జ రిగిందని, ఈ విచారణ నివేది కను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారి ఖు ష్బూ గుప్తాలకు సమర్పించ డం జరిగిందని, తదుపరి చ ర్యలు జిల్లా కలెక్టర్, జిల్లా వి ద్యాశాఖ అధికారి తీసుకుంటా రని తెలిపారు.




# గుర్తుతెలియని పిల్లాడి ఆచూకీ తెలపండి

**ఐసిడిఎస్ కేంద్రంలో పదిలం**



**ఖానాపూర్ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ లొ గుర్తు తెలియని పిల్లాడి ఆచూకీ తెలిసినవాళ్లు వివరాలు తెలిపి వాళ్ల కుటుంబ సభ్యులకు చేర్చాలని ఒక ప్రకటనలో కోరుతున్నారు పిల్లాడు మహారాష్ట్ర బార్డర్లో దొరికాడని అయితే ఫోటోలో గల పిల్లవాడు ఆచూకీ కోసం తల్లిదండ్రుల పేర్లు ఊరు అడిగితే నిర్మల్ జిల్లా అని తప్ప వేరే విషయం తెలపడం లేదన్నారు ఫోటోను గమనించి తెలిసిన వ్యక్తులు ఆచూకీ తెలపాలన్నారుు.

# ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యత తో చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు. భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలని, సరిపడినంతమంది కూలీలను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్






**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** పోలీస్ అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఆదేశాల మేరకు, ఈరోజు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఆధ్వర్యంలో నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థినీ%-%విద్యార్థులు పాల్గొన్నారు.వారికి పోలీసులు వినియోగించే లిఆయుధాలు, సాంకేతిక పరికరాలు, సైబర్ నేరాలు గంజాయి వాడకం పై కలిగే అనర్థాలు, పోలీసు విధులు,షీ టీమ్, భరోసా, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలుతదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లో పని చేసే ప్రతి సిబ్బంది విధులు, బాధితులు పోలీస్ స్టేషన్‌కు ఎలా ఫిర్యాదు ఇవ్వాలి, ఆ ఫిర్యాదు తర్వాత ఏ శాఖ ఎలా విచారణ జరుపుతుందన్న అంశాలను విద్యార్థులకు వివరించారు. కొన్ని పరికరాల పనితీరును ప్రాక్టికల్‌గా చూపించారు. డయల్ 100 విధానం గురించి, బాధితులు కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారన్న విషయాలను కూడా క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఆయుధాల వినియోగం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాజేష్ మీన, విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు భద్రతా నిబంధనలు, సైబర్ నేరాల అవగాహన అంశాలను వివరిస్తూ మార్గదర్శనం చేశారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలు ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9ఎం ఎం పిస్టల్ ు అలాగే బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ కిట్లు, గంజాయి.ఇతర మత్తు పదార్థాల నిరోధక పరికరాలు, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్ తదితర స్టాళ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల రక్షణకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు, డయల్ 100, సైబర్ నేరం ఫిర్యాదు నంబర్ 1930వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజేష్ మీన, తో పాటు రూరల్ ఇన్స్పెక్టర్, ఆర్ ఐ రమేష్, ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యపు అలవాట్లను కూడా అలవర్చుకోవాలి







**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు పాఠశాల చదువు తో పాటు ఆరోగ్యపరమైన అ లవాట్లను కూడా అలవర్చు కో వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన "ఆరోగ్య పాఠశాల" స మీక్ష సమావేశంలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, ఆరోగ్య పా ఠ శాల కార్యక్రమం ద్వారా వి ద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగా హన పెరుగుతోందని, రక్తహీన త, ఐరన్ మాత్రల ప్రాధాన్యం వంటి అంశాలపై చైతన్యం ఏ ర్పడిందని పేర్కొన్నారు. ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ నిర్వ హించి తల్లిదండ్రులకు కూడా ఆరోగ్యంపై అవగాహన కల్పిం చాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 23 పాఠశాలల్లో మ రుగుదొడ్లు లేవని గుర్తించామ ని, వాటి నిర్మాణానికి ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరు చేసి నట్లు తెలిపారు. విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లు పెం పొందించడంలో ఉపాధ్యాయు ల పాత్ర కీలకమని పేర్కొన్నా రు. ఈ సందర్భంగా బీంసరి పా ఠశాల ఉపాధ్యాయుడు నీలం వెంకట్ రచించిన ఇంగ్లీష్ కవిత ను విద్యార్థులు నేహ, ప్రణవి పఠించారు. విద్యార్థులు ఆరో గ్య పాఠశాల ద్వారా పొందిన ప్రయోజనాలను పాటలు, ప్ర జెంటేషన్ రూపంలో వివరిం చారు. అలాగే విద్యార్థులకు ప్ర శంసా పత్రాలను కలెక్టర్ అంద జేశారు. అనంతరం ఆరోగ్య పాఠశాల ఇన్నోవేషన్ ఛాలెం జ్ లో ప్రతిభ కనబరిచిన పాఠ శాలలకు కలెక్టర్ నగదు పుర స్కార ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేశారు. టి జి ఎం ఎస్ జైనథ్, గుడిహత్నూర్ పాఠశా లలకు చెరో రూ.50,000/-, జె డ్పీ ఎచ్ ఎస్ పిప్పార్ వాడ పా ఠశాలకు రూ.25,000/-, జెడ్పీ ఎస్ ఎస్ బోరిగాం పాఠశాలకు రూ.50,000/-, జెడ్పీ ఎచ్ ఎస్ రణదీవెనగర్ పాఠశాలకు రూ. 75,000/- చొప్పున నగదు పు రస్కారాలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పాఠశా ల కోఆర్డినేటర్ అజయ్, ప్రధా నోపాధ్యాయులు, కేజీబీవీ ప్ర త్యేక అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఎంఐఎం మీదనే నమ్మకం

**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద న మ్మకం కంటే ఎంఐఎం పార్టీ మీ దనే నమ్మకం ఉందని,ఆ నమ్మ కంతోనే ఎన్నికల్లో గెలుస్తామ ని వారు ధీమాగా ఉన్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవా రం యాదగిరి నగర్, జూబ్లీ హి ల్స్, రహ్మత్ నగర్ లో నిర్వ హించిన ప్రచారంలో రాష్ట్ర అ ధ్యక్షులు రామచందర్ రావుతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ హైదరా బాదులోని పాత బస్తి లాగా, జూబ్లీహిల్స్ మరో పాతబస్తీ గా మారొద్దూ అంటే బిజెపి పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చా రు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పర్యాటకంపై ఆస క్తి పెంపొందించేందుకు గత నెల 19వ తేదీన జిల్లా పర్యాటక శా ఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపోద్ఘాతం పోటీల ను నిర్వహించారు. ఈ పోటీ ల్లో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతు లు అందజేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ పర్యాటకం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పో షిస్తోందని అన్నారు. ఆదిలా బాద్ జిల్లాలో ప్రకృతి సౌంద ర్యం, జలపాతాలు, గిరిజన సంస్కృతి, చారిత్రక ప్రదేశాలు పర్యాటక ఆకర్షణగా నిలుస్తు న్నాయన్నారు. విద్యార్థులు ఈ సంపదను తెలుసుకొని ప్రపం చానికి పరిచయం చేసే దిశగా ఆలోచించాలని తెలిపారు. అ నంతరం విజేతలకు సర్టిఫికె ట్లు, ట్రోఫీలు కలెక్టర్ అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా ప ర్యాటక అధికారి రవికుమార్, గైడ్ లింగన్న, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.